# 165. (333)

"నా కుమారుడా నీ హృ దయము నాకిమ్ము" సామె 23:26

పల్లవి: ఇమ్ముగ నీ హృదయము నిమ్ము ఇమ్మనెన్ నీ ప్రభు
నావలో నిను యావల జేర్చును - నాధుని నామము

1. లోక సముద్రము దాటునపుడు దుఃఖ సంకటములకు జడియకు
నావలో నిను యావల జేర్చును నాధుని నామము ॥ఇమ్ముగ॥

2. లోకమంతా యురులే నీకు లోకాశలకు లొంగెదవేల
లోక రక్షకుడేసుని మాటకు లోబడు మిప్పుడే ॥ఇమ్ముగ॥

3. పాపమును జేర కూర్చితి నీవు పాపమును జేయ నేర్చితి నీవు
పావనమగు ప్రభు నామమును ప్రాపుగా వేడుము ॥ఇమ్ముగ॥

4. శాంతి నియ్యని కారెడి తొట్లన్ వాంఛతో నీవు తొలిపించితివి
పూర్ణశాంతిని ప్రభు నీకిచ్చున్ పూజ్యుని వేడుము ॥ఇమ్ముగ॥

5. లోకమును నీవు వీడవలయును లోక మాయలో నిలిచెదవేల
జాగుచేయక జీవముండగనే జేరుము యేసుని ॥ఇమ్ముగ॥